# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 28-04-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-04-28 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-04-29 | 2023-04-30 | 2023-05-01 | 2023-05-02 | 2023-05-03 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 2.0 | 6.0 | 12.0 | 15.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.7 | 36.0 | 35.8 | 35.4 | 34.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.5 | 25.6 | 25.3 | 24.8 | 24.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 77 | 75 | 79 | 81 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 53 | 51 | 47 | 49 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 9 | 8 | 9 | 12 |
| గాలి దిశ (డిగ్రీ) | 160 | 160 | 160 | 100 | 110 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 7 | 7 | 7 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-37 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశెనగ కోత చేపడుతున్న రైతులు కాయలను మధ్యాహ్నం వరకు ఆరబెట్టి కాయలో తేమ 9% ఉండేలా నిల్వ చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్ళేలపై ఉన్న ధాన్యాన్ని ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరుచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నీటిపారుదల కింద వేరుశనగ నాట్లు వేసే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేపట్టాలి. రసంపీల్చే పురుగులను నియంత్రించడానికి విత్తనాన్ని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 2 మి.లీ.+4 మి.లీ. నీటికి కలిపి ఒక కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధిచేయాలి. |
| వరి | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| పశుగ్రాసం మేజ్ | • నీటి వసతి గల భూముల్లో జొన్న, మొక్కజొన్న మరియు సజ్జ రకాల పసుగ్రాసాన్ని పెంచుకోవచ్చు మరియు 45-50 రోజుల తర్వాత పచ్చిగడ్డి కోసుకోవచ్చు. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున మిరప పంటలో తామర పురుగులు మరియు తెల్ల నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. తామర పురుగులు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేదా) స్పైనోసాడ్ 0.25 మి.లీ (లేదా) డైమీథోయేట్ 2 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లనల్లి నివారణగా డైకోఫాల్ 5 మి.లీ. (లేక) ఒమైట్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| కస్తూరి మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.35 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |